RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 ఆదివారం 08 జూన్ 2025

## చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం



మన సాక్షి గొంతుక డెస్క్ ఆస్తమాతో బాధపడుతున్న రోగులకు బత్తిన సోదరులు ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీకి హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. 8, 9 తేదీల్లో జరిగే పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంది. మృగశిర కార్తె సందర్భంగా బత్తిన కుటుంబ సభ్యులు ఏటా చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. ఈ సారి పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించనున్నారు.



## ఆందోళనకరంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారుగత ఏడాది ఏప్రిల్‌తో పోల్చితే రాష్ట్ర ఆదాయం ఈ ఏడాది ఏప్రిల్‌లో 24.20 శాతం తగ్గిందని ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. కాగ్ నివేదికలే ఈ వివరాలను వెల్లడిస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఈ విషయంలో కుట్రపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు.

## సోనియా గాంధీకి అస్వస్థత..

మన సాక్షి గొంతుక డెస్క్ అగ్రనేత సోనియాగాంధీ మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. సిమ్లాలో ప్రియాంకాగాంధీ కుటుంబంతో కలిసి వేసవి సెలవులు గడిపేందుకు వెళ్లిన సోనియా ఆరోగ్యం క్షిణించింది. దీంతో సిమ్లాలోని ఇందిరగాంధీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ఆమెకు చికిత్సను అందిస్తున్నారు. సీనియర్ వైద్యులు సోనియాకుఎమ్మారై పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోగ్యం సిమ్లాలో క్షీణించింది.



## కాళేశ్వరంపై జరుగుతుందంతా దుష్ప్రచారమే

మన సాక్షి గొంతుక డెస్క్ రాజకీయంగా ఎదుర్కోలేక కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారాలు చేసి తమపై నిందలు మోపాలని కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ ప్రాజెక్ట్‌లు కూలింది రెండు పిల్లర్లేనని, కానీ ఈ ప్రభుత్వం మాత్రం మొత్తం కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలినట్లు ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరు అందించామని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ మహారాష్ట్ర అభ్యంతరాలు చెప్పకుండా కూడా చర్చలు జరిపి ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 45 రోజులకే మహారాష్ట్రతో చర్చలు జరిపామని చెప్పారు.



## టీటీడీ కౌంటర్లు ప్రారంభం



మన సాక్షి గొంతుక డెస్క్ తిరుమల శ్రీవారి దర్శనార్థం శ్రీవారి మెట్టు మార్గాన కాలినడకన వెళ్లే భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్ తెలిపింది. అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్ల జారీని నిన్నటి నుంచి ప్రారంభించినట్లు వెల్లడించింది. శ్రీవారి మెట్టు డీడీ టోకెన్లను జారీ చేయడానికి నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని, టీటీడీ ఏర్పాట్లపై భక్తులు కూడా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

## వన్‌టైమ్ ఎమ్మెల్యే గా మిగిలిపోవద్దు



మన సాక్షి గొంతుక డెస్క్ వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. ప్రజలు అన్నీ గమనిస్తారు.. జాగ్రత్తగా ఉండాలిగత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం" చంద్రబాబు తెలిపారు.

## కొత్త ఆటో రిక్షాలకు అనుమతి

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్‌ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రేటిరోఫిట్మెంట్ చేసి వాటి ఇంజిన్‌ను ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్‌పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్‌తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరో వైపు ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 10 వేల కొత్త ఎల్పీజీ, 10 వేల కొత్త సీఎన్‌జీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ల బాల నరసయ్య,సుజాత కూతురు వివాహానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటివిద్యనాథ్ అందించారు. ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా కోడూరి మహాత్మాచారి, అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్, వేముల బాలరాజు, పిన్నింటి నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు సిరిపాటి రామదాస్, దాచేపల్లి రాజయ్య, అవధూత శ్రీనివాస్, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ వివాహానికి అండగా నిలిచిన జిల్లా సందీప్....

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండల కేంద్రంలోనీ ఇంద్ర నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ళ సుజాత బాలనర్సయ్య ల కుమార్తె భవాని వివాహానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సామాజిక వేత్త జిల్లా సందీప్ 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.అనంతరం అమ్మాయి కుటుంబసభ్యులు జిల్లా సందీప్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయం అందించిన జిల్లా సందీప్ మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో నుండి పేదలకు తోచిన సహాయం అందించడంలోనే మనసు సంతృప్తి చెందుతుందని ఇక ముందుకూడా నిరుపేదలకు సహాయం అందించి ఆదుకోవడంలో ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోడూరి మహాత్మా చారి,చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్,ఉపాధ్యక్షులు పోచంపల్లి నాగరాజు, నల్లగోని బాలకిషన్,ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,చెరుకూరి శ్రీనివాస్,కురాకుల రవి, సిరిపాటి రామదాసు,నీల రమేష్, ఆవదూత శ్రీనివాస్,గంధమల్ల కిష్టయ్య, కొండ హరికృష్ణ,చింతల కరుణాకర్,బొట్టు సుధాకర్,సందేల రాము,మహిళా నాయకురాలు వేణు వందన,కళ్యాణ్ రామ్,హరి బాబు,పరిధి శ్రీనివాస్,యువ నాయకులు అఖిల్ మాల,మోహన్ గౌడ్,సమ్మేశ్వర్, తదితరులు పాల్గొన్నారు...

# నిరుపేదలను ఆదుకోవడంలో ముందుంట

## చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్నల్లనాగుల శ్వేత వెంకన్న



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంనిరుపేదలను ఆదుకోవడంలో తాను ముందుంటానని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు బచ్చన్నపేట మండల కేంద్రంలోనీ ఇంద్ర నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ళ సుజాత బాలనర్సయ్య ల కుమార్తె భవాని వివాహానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అనంతరం అమ్మాయి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కోడూరి మహాత్మా



చారి, మండల జనరల్ సెక్రెటరీ అల్వాలఎల్లయ్య, నల్లగోని బాలకిషన్ ,జిల్లా సందీప్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్,ఉపాధ్యక్షులు పోచంపల్లి నాగరాజు,చెరుకూరి శ్రీనివాస్,కురాకుల రవి, సిరిపాటి రామదాసు,నీల రమేష్,ఆవధుల శ్రీనివాస్,గంధమల్ల కిష్టయ్య, కొండ హరికృష్ణ,చింతల కరుణాకర్,బొట్టు సుధాకర్,సందేల రాము,మహిళా నాయకురాలు వేణు వందన,కళ్యాణ్ రామ్,హరి బాబు,పరిధి శ్రీనివాస్,యువ నాయకులు అఖిల్ మాల ,మోహన్ గౌడ్,సమ్మేశ్వర్, తదితరులు పాల్గొన్నారు...




## ఘనంగా బక్రీద్ పండుగ కార్యక్రమం

# జరుపుకున్న ముస్లిం సోదరులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామం లో బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్ గా వద్ద శుభాకాంక్షలు చెప్పుకుంటున్న కొంపెల్లి ముస్లిం సోదరులు . అమీర్ సాబ్ షేక్ షఫీ . షేక్ లతీఫ్. షేక్ నజీర్ . షేక్ అబ్దుల్ నభి. షేక్ మోహిన్ పాషా. రఫీ. అనాస్. సాదిక్. రియాజ్. మాజ్. అనీఫ్. మునీర్. మరియు ముస్లిం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యం ఒకేసారి మూడు నెలలు పంపిణీ...



కిల్ల ఘనాపూర్ మండల్ జూన్ 7 (మన సాక్షి గొంతుక :రామకృష్ణ శ్రీనివాస్): వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం ప్రజలు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ఒకేసారి చేయడం చాలా మంచిది అన్నారు ఎక్కువ కుటుంబం ఉన్నవారు మరియు ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నవారికి చాలా మేలు కరమైన విషయం అన్నారు అలాగే వర్షాకాలంలో రావణ ఇబ్బంది జరుగుతుందని ముందు చూపు మేరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్రం ఇస్తున్నటువంటి ఉచిత బియ్యం పంపిణీ మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయానీ మండల అధ్యక్షులు కోరిగెల గోపి ముదిరాజ్ స్వాగతిస్తూ... మండలం లోని ప్రతి లబ్ధిదారుడు చౌక ధర దుకాణానికి వెళ్లి మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి తీసుకొవలని కోరడం జరిగినది.

# బిసి యువత కలలు కాలిపోతే చలించాల్సింది ప్రభుత్వమే

## ఎమ్మార్వో కి బొడ్డుపల్లి చంద్రశేఖర్ వినతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంబహుజన యువకుడి కలల్ని కాల్చేసిన షార్ట్ సర్క్యూట్ ప్రభుత్వమే ఆదుకోవాలి డిమాండ్ చేసిన బొడ్డుపల్లి చంద్రశేఖర్ చిట్టిమల్ల సర్వేష్ అనే పట్టుదల గల బీసీ యువకుడు, గ్రామీణ ప్రజలకు సేవలందించాలనే ధ్యేయంతో స్థాపించిన మినీ బ్యాంక్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ?3 లక్షల విలువైన పరికరాలు కాలిపోయాయి. ఇది ఒక సామాన్య సంఘటన కాదు ఒక్క వాడి జీవితాన్ని అర్థాంతరంగా నిలిపేసిన మానవీయ విపత్తు. ఇది ఆర్థిక నష్టం కాదు ఇది ఒక బీసీ యువకుడి ఆశల దగ్ధంవారి శ్రమ, వారి కష్టసాధ్యమైన లక్ష్యాలు, బహుజనుల కోసం చేసిన ప్రయత్నాలు ఇది ఓ కుటుంబానికి కాదు, ఓ వర్గానికి, ఓ ఆశయానికి ఎదురు దెబ్బ.ప్రభుత్వం స్పందించాలి.ఇది సామాజిక న్యాయం కోసం పరీక్షపెద్దవూర ఎమ్మార్వో కి బహిరంగంగా వినతి చేయడం జరిగింది. బాధితుడికి న్యాయం జరగాలన్న బీసీ సమాజ్ డిమాండ్ ఇది కేవలం పౌర హక్కు కాదు, ఇది ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి పరీక్ష. మౌలిక సతుల లోపం గ్రామీణ యువత భవిష్యత్తుకు అడ్డుగోడ బీసీ యువతర అభివృద్ధికి ప్రభుత్వం గుర్తించాలి ఇలాంటి ఘటనలపై స్పందించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఇది బీసీ అభివృద్ధిని అడ్డుకునే పరంగా భావించబడుతోంది.చిట్టిమల్ల సర్వేష్ ఒక్కరే కాదు ఇది వేల మంది బీసీ యువత ప్రతిబింబంఈ సంఘటన ద్వారా ప్రతీ గ్రామంలో ఉన్న ఓ ఆశతో బతుకుతున్న యువకుని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇటువంటి సమయాల్లో ఆదుకోవాల్సింది. చలించాల్సింది ప్రభుత్వాలే .బహుజన సంఘీభావం నిరాశలో సానుభూతి, పోరాటంలో సమరభేరిబీసీ సమాజ్ రాష్ట్ర నాయకుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ సంఘటనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఆయనతోపాటు తెరాస సీనియర్ నాయకుడు బాలగోని యల్లయ్య గౌడ్, బుడిగపాక సత్యనారాయణ, వడ్లపల్లి లాలయ్య తదితరులు సంఘీభావం తెలుపుతూ ఆయనతో పాటు ఉన్నారు. మహిళా శక్తి, యువత శక్తి, మేధాశక్తి బీసీ హక్కుల కోసం ఒకే గళంగాఈ సంఘటనను వ్యక్తిగత విషాదంగా కాక, ఒక సామాజిక బాధ్యతగా భావించి మహిళలు, యువత, మేధావులు కలిసి నిలబడ్డారు. ఇది బీసీ సామాజిక చైతన్యానికి నిదర్శనం. ఇది సమాజాన్ని కదిలించాల్సిన కాలక్షేపం కాదు ఇది పోరాటానికి పిలుపుబహుజనుల కలలను కాల్చే వ్యవస్థపై ప్రశ్నలు వేయాలి. బాధితుడికి న్యాయం జరగాలి. ప్రతి బీసీ కుటుంబం ఈ సంఘటనలో తన పిల్లవాడి బాధను చూడాలి.బీసీ సామాజిక ప్రగతి కోసం, ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఇది మొదటి అడుగు.ఇక్కడ నుండి తిరిగి వెనక్కి వెళ్లేది లేదు. ఇది న్యాయం సాధించే వరకు సాగబోయే సమర యాత్ర.

# ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలన విజయాలపై చర్చ...





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన విజయాలపై మరియు నూతన మండల కమిటీ పరిచయ కార్యక్రమం మరియు బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి సంబంధించిన బీజేపీ మండల కార్యశాల బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులుఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కొత్త మండల కమిటీ సభ్యులకు పరిచయం, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగింది.ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్ మరియు మార్త రాజభద్రయ్య పాల్గొన్నారు.డా. సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ “ఆపరేషన్ సిందూర్” విజయంతో దేశ దౌత్య సామర్థ్యం మరోసారి నిరూపితమైందన్నారు.ప్రధాని మోదీ నాయకత్వం దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా పెంచిందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు = 420 హామీల మోసం అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అని పేరు చెప్పి ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం దౌర్భాగ్యం అని అలాగే నిరుపేదలైన అర్హులకే ఇందిరమ్మ కమిటీలతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి చేరుకొని ప్రజలకు 11 సంవత్సరాల మోడి సారథ్యంలో కేంద్ర ప్రభుత్వ విజయాలు మరియు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారుఅలాగే రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ నెలలో ఇచ్చినటువంటి కార్యక్రమాలు పర్యావరణ దినోత్సవం యోగా డే శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ఎమర్జెన్సీ డే విధించి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా చర్చ మొదలగు కార్యక్రమాలు కార్యకర్తలు విజయవంతంగా అన్ని గ్రామాలలో అమలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేను,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్,మండల ఉపాధ్యక్షులు భయ్యా రమ మాజీ ఎంపీటీసీ పీసాల సాంబయ్య మామిడిపల్లి శారద మండల కార్యదర్శి వజ్ర రవికుమార్ తిప్పని రాంబాబు, మండల కోశాధికారి జక్కుల మహేందర్ మాజీ జెడ్పీటిసి టింగిలికారి సత్యానారాయణ మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత సీనియర్ నాయకులు బొల్లపల్లి రాజు గౌడ్ భయ్యా రాజు భూత్ అధ్యక్షులు కొలగాని సుధాకర్ అల్లే మహేందర్ వేల్పుగొండ రవి పిట్టల స్వామి కోరుకొప్పుల ప్రశాంత్ బోరిగం వీరన్న వేముల సురేష్ పోగుల యాదగిరి లకిడే నాగరాజు బత్తిని వీరస్వామి నకినబోయిన రమేష్, తోట మల్లేశం భయ్యా మాలగం కుక్కల సదయ్య బండి శ్రావణ్ కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురువ కలగంటి రాములు అనంత లోకాలకు.



గద్వాల జిల్లా ప్రతినిధి విజయ భాస్కర్ జూన్ 7 ( మన సాక్షి గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా గోనుపాడు గ్రామానికి చెందిన కురువ కలగంటి రాములు.. పొట్టేలు వ్యాపారం కొరకు పెబ్బేరు సంతకు వెళ్లారు. తిరిగి వస్తుండగా. దారి మధ్యలో బులోరా పంచర్ కావడం జరిగింది.. పంచర్ పూర్తి చేసుకుని బులోరా ఎక్కే ప్రయత్నంలో. రైట్ సైడ్ లారీ గుద్దడం జరిగింది. దీంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మరణించారు.

# వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి...ఆదేశ అనుసారంతో



పెబ్బేరు మున్సిపాలిటీ 2 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికతేది 06/06/2025బినపెబ్బేరు పట్టణ కేంద్రంలో 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా గాడిముడి గణేష్ . ఎన్నుకోవడం జరిగింది.2 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా దేగ సత్యనారాయణ ఎన్నిక,ఉపాధ్యక్షులు బోయ వీరస్వామి, ఎర్రం ఆదిత్య ఎన్నిక,ప్రధాన కార్యదర్శులు ఎద్దుల సర్వారెడ్డి ఎన్నిక,మహిళా కార్యదర్శిగా ఉయ్యాల ఉమా ఎన్నిక,కోశాధికారి బొల్గరి శివప్రసాద్ ఎన్నిక,కార్యదర్శులు బొల్గరి శేఖర్ , దాసరి కృష్ణ , దేగ గోపాల్ , ఎల్ల స్వామి , చౌడయ్య గా ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ టౌన్ ఉపాధ్యక్షులు గంధం సునీల్ కుమార్, 2వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మంద అక్కమ్మ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి , యుగంధర్ రెడ్డి,మహిళాకార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 08 జూన్ 2025

# రాజకీయ అవగాహన లేని సన్నాసులు..!

**పదేళ్ల మోసాలన్నీ నాకు తెలుసు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పాపిరెడ్డిగూడలో "వీరావేశం"గా ఎమ్మెల్యే ప్రసంగం**

**ఇందిరమ్మ ఇండ్లపై అవాకులు చవాకులు,గుడి వెనక దండం పెట్టినట్టుగా రాజకీయాలు..!**






పాపిరెడ్డిగూడ (కేశంపేట మండలం), జూన్ 7(మన సాక్షి గొంతుక)"రాజకీయ అవగాహన లేని కొందరు వెధవ సన్యాసులు పొద్దున్నే లేచినప్పటి నుండి చిల్లర రాజకీయాలు చేస్తూ, బాగా పనిచేసే నాయకుల్ని టార్గెట్ చేస్తున్నారు. అలాంటి వారి అవాకులు చవాకులకు భయపడే ప్రసక్తే లేదు" అని షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. పాపిరెడ్డిగూడ గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం మరియు వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో "వీరావేశం"తో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ, "ఎవరూ శాశ్వతం కారు, పదేళ్లుగా ఎవరు ప్రజలను ఎలా మోసగించారో నాకు, గ్రామస్తులందరికీ బాగా తెలుసు" అని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల గురించి అవాస్తవాల్ని ప్రచారం చేస్తున్న నేతలు మొహం కడిగి బస్సెక్కాలి. గత పదేళ్లలో ఒక్క ఇంటి కట్టడం లేకుండా, దళిత బందుతో ఒకరికి ఇస్తే ఇక అందరికీ ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్న గులాబీ నాయకులు ఇప్పుడేం ధర్మపురాణాలు చెబుతున్నారు?" అని ప్రశ్నించారు. ఇప్పుడున్న ఇండ్లు సరిపోకపోతే మరో 25 ఇండ్లు పెంచుతా కానీ, ఇచ్చిన మాట తప్పను. ప్రజాపాలన అంటే ఇదే. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ గులాబీ నాయకులు అక్కసు చెంది బదులు మాటలతో తీర్చుకుంటున్నారు" అని ధ్వజమెత్తారు. "క్రీడలు పెద్ద ఎత్తున జరపండి, 100 టీములు వచ్చినా నేనే అన్ని ఏర్పాట్లు చేస్తాను" అని యువతను ఉత్సాహపరిచారు. తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి స్పందిస్తూ "ప్రజల సమస్యలు తెలుసుకునే నాయకత్వం ఎమ్మెల్యే శంకర్‌ది. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల డబ్బా రాజకీయాలకు ఇది తగిన సమాధానం. గ్రామాల్లో అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్ర సర్కార్ అవమానపరిచింది...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 7 హైదరాబాద్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ప్రభుత్వ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవమానపరిచింద ని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను పూర్తిగా విస్మరించిందని కవిత ఆరోపించారు. ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఎలను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ కేవలం ఒక డీఎ మాత్రం విడుదల చేసి మిగిలిన వాటిని విస్మరించిందని కవిత విమర్శించారు. ప్రభుత్వ తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగు లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆవేదన చెందుతున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఉద్యోగులను మోసం చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల త్యాగాలను గుర్తించి హామీలను గౌరవించాలని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలు తక్షణమే నెరవేర్చాలని పెండింగ్ లో ఉన్న డిఎ లను విడుదల చేయాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆవేదన పట్టించుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని కవిత హెచ్చరించారు.




## గద్వాల్ జిల్లా జిల్లా కేంద్రం లో ఈద్ అల్ ఆదా బక్రీద్ పండగ

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 7 (మన సాక్షి గొంతుక)త్యాగాలను ప్రతీక అయినటువంటి రోజును ముస్లిం సహోదరులు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగ రోజున జరిగే నమాజ్ అనంతరం రాష్ట్రం దేశం ప్రపంచం సుఖశాంతులతో వర్ధిల్లాలని, సమస్త మానవాళి అభివృద్ధి పదంలో నడవాలని దుఆ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమం లో పలువురు రాజకీయ నేతలు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న గొంగళ్ళ రంజిత్ కుమార్



గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జులై 7. (మన సాక్షి గొంతిక)ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో సోమనాద్రి అన్న కూతురు రిసెప్షన్ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కార్తీక్ మల్దకల్ మండల అధ్యక్షులు విష్ణు,చిన్న రాముడు గోపాల్లు పాల్గొన్నారు.



## ఘనంగా శివ ప్రకాష్ జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ ఫనిగిరి కాలనీలోని ఆదర్శ ఫౌండేషన్ అనాధ పిల్లల శరణాలయంలో గల అనాధ పిల్లలతో స్థానిక నాయకులు కేక్ కట్ చేయించి, వారికి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. మలక్ పేట్ లోని ఫిన్ డీప్ స్కూల్ విద్యార్థులకు, మారుతి నగర్ హనుమాన్ ఆలయం వద్ద పేదలకు ఆహారాన్ని అందజేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. రమేష్ గౌడ్ మాట్లాడుతూ యువనేత శివ ప్రకాష్ ఉద్యమ కాలం నుంచి టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీలో గొప్ప పదవులు పొందాలని మనస్ఫూర్తిగా భగవంతుడుని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. శివ ప్రకాష్ కు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు తిరుపతి బాలాజీ ప్రసాదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కున్న ఎల్ఓసి అందించిన అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు



గద్వాల జిల్లా ప్రతినిధి విజయ భాస్కర్ జులై 7 (మన సాక్షి గొంతుక)అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండలం పరిధిలోని తూంకుంట గ్రామానికి చెందిన రవి గారి ఆపరేషన్ కొరకు ? 5,00,000/- రూపాయలు ఎల్ఓసి కాఫీ అందజేశారు అలంపూర్ నియోజవర్గంలోని పలు కార్యక్రమాలకు హాజరై వెళ్తుండగా మార్గమధ్యంలోనే కార్ నిలిపి రవి కు ఆపరేషన్ కొరకు ఎల్ఓసి ఫైల్ పై సంతకం పెట్టి మానవత్వం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## గంటల వ్యవధిలోని కేసు చేదించిన గద్వాల పోలీసులు




గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జులై 7 (మన సాక్షి గొంతుక)గద్వాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ చేసిన లారీని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు అయితే బాధితుడు సాదిక్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై కళ్యాన్ కుమార్ విచారణ చేపట్టారు. అయితే ఎత్తుకెళ్లిన లారీని సాంకేతిక విభాగ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించారు. అయితే వనపర్తి పెబ్బేర్ బిజినపల్లి నాగర్ కర్నూల్ బాల్నగర్ మీదుగా లారీ వెళ్తున్నట్లు గుర్తించారు. దాదాపు 8 గంటల వ్యవధిలోనే బాల్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద లారీని గుర్తించారు. దీంతో లారీని పోలీసులు స్వాధీనం చేసుకొని గద్వాల స్టేషన్ కు తరలించారు లారీ విలువ 10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు కేసు చేదనలో సాంకేత విభాగ సిబ్బంది చంద్రయ్య, కిరణ్, రాజు యాదవ్ లు కృషి అభినందనీయ మన్నారు. స్వాధీనం చేసుకున్న లారీని బాధితులకు ఇవ్వనున్నట్లు ఎస్సై తెలిపారు.



## ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ,బొడ్రాల ప్రతిష్టలు...

గోప్లాపూర్ గ్రామ ధ్వజస్తంభ,సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ,బొడ్రాల ప్రతిష్టలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపానగల్ మండలం గోప్లాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా గత మూడు రోజుల నుండి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ,బొడ్రాలప్రతిష్ట,సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఇట్టి వేడుకలకు గ్రామస్థుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించారు. వేద పండితులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ధ్వజస్తంభ, బొడ్రాల ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. నిరంజన్ రెడ్డి వెంటజిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీఎం.పి.టి.సిమిద్దె.కృష్ణ,మాజీసర్పంచ్.గంధం.లక్ష్మి,నాయకులువీరసాగర్,చిట్యాల .రాము,శేషిఫణి,నరసింహ,మిద్దె.అశోక్,అంజియాదవ్,ప్యాట.తిరుపతయ్య,గంధం.శాంతయ్య ,బొట్టు.కురుమూర్తి,వెంకటయ్య,రాజేశ్వర్ శెట్టి తదితరులు ఉన్నారు

## బక్రీద్ సందర్భంగా ఈద్గ వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహాబుద్దీన్ ఖాన్**



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) బక్రీద్ పండుగ సందర్భంగా.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల పెద్దపులి నాగారం గ్రామంలో.. ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహబుద్దీన్ ఖాన్ పాల్గొని గ్రామ ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగానికి ప్రత్యేకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని ఆయన మతాల మధ్య ఐక్యత బక్రీద్ పర్వదినా ఈద్ ముబారక్ కార్యక్రమాన్ని కృతుంగ బ్లాంకెట్ హాల్ ఆత్మీయ పలకరింపులతో, శాంతి సౌభ్రాతృత్వాల కలయికతో పులకరించి పోయింది. అన్ని వర్గాల సోదరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక కేవలం సంబరాలకే పరిమితం కాలేదు. విభిన్న సంస్కృతులు, మతాల మధ్య ఐక్యత ఎంత గొప్పగా ఉంటుందో చాటి చెప్పింది. మానవతా విలువలను మరింత పెంపొందించేలా స్ఫూర్తినిచ్చింది. శాంతి, ఐక్యత, మానవతా విలువలను , ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ముబారక్ లాంటి కార్యక్రమాలు ఎంతో సఖ్యతను స్నేహాన్ని పెంచుతాయని ఆయన అన్నారు..

## కాంగ్రెస్ పార్టీ నాయకుడి పార్థివ దేహానికి నివాళులర్పించిన దేప భాస్కర్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొరెంకల యాదయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. పార్థివ దేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ఁ%టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ జగన్ బొక్క భూపాల్ రెడ్డి, ఎండీ అఫ్జల్,కత్తుల వెంకటేష్, ఢిల్లీ కృష్ణ ,సుధాకర్ రజినీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ప్రమాదం అంచున మూగజీవులు

## ప్రయాణికులు తస్మాత్ జాగ్రత్త.

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జులై 7 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో ఉండే ఎచ్ పి పెట్రోల్ బంక్ పక్కన విధ్యుత్ నియంత్రిక ఉండటం దానికి చుట్టు కంచెలేకపోవడంతో ప్రమాదం సంబావించే అవకాశం ఉంది. బస్టాండ్ కు కూడ ఇక్కడి నుండి అడ్డదారిలో ప్రయాణికులు వెళ్తుంటారు. అస్సలే వర్షాకాలం ప్రయాణికులు తస్మాత్ జాగ్రత్త.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి. సాగు భూమిలే కావాలా



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిమొయినాబాద్ మున్సిపాలిటీ లో ఎనికెపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 99.14 ఎకరాల సాగు భూములను ప్రభుత్వం గోశాల ఏర్పాటుకు స్వాధీనం చేసుకుంటున్నందుకు నిరసనగా " పేద రైతులకు మద్దతుగా" భూమిని కోల్పోయిన పేద రైతులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సందర్శించి బాధిత రైతులకు భరోసా కల్పించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు . పి. సబితా ఇంద్రారెడ్డి . ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి రైతులతో కలిసి నలుమూల పంటపొలాలను పరిశీలించి వారి నుంచి పూర్తి వివరాలు తెలుసుకొని భూమి కోల్పోతున్న రైతులకు భరోసగా ప్రభుత్వంపై భూ పోరాటం చేద్దామని హామీ ఇవ్వడం జరిగినది..ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, గత 17 నెలలుగా రాష్ట్రంలోనే వివిధ నియోజకవర్గంలో,.. ముఖ్యముగా మహేశ్వరం లోని కందుకూరు ఘటన, కొడంగల్ లోని లగచర్ల, నిన్న గద్వాల్, నేడు ఎనికెపల్లి వరుస ఘటనలు బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. భూమిని కోల్పోతున్న రైతులుకు మద్దతుగా స్థానిక అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా వారు ప్రభుత్వ భూమి అని చెప్పడం జరిగినది,. ఈ విషయంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ 1998 వరకు ఆ భూమి వాళ్ల పేరు మీద ఉన్నది, వాళ్ళు సిస్తులు కట్టి అట్టి భూమిని వ్యవసాయంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు, ఆ భూమి వాళ్ళ అధీనంలో ఉన్నది వాళ్ళకి హక్కులు ఉన్నాయి కదా 70 ఏళ్ల నుంచి వాళ్ళు సాగు చేసుకున్నారు కాబట్టి వాళ్ళకి ఆ భూమి హక్కు ఉన్నది అని తెలిపారు.. 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ ఫోలింగ్ విషయంలో గవర్నమెంట్ అని కాలంలో వచ్చిందని తెలిపారు,..రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా భూములు లాక్కోవటం అన్యాయమని అధికారులకు నిలదీశారు . ఈ ప్రభుత్వం నిజంగా భూమిని పులింగ్ చేయాలంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చట్టప్రకారం చేయాలని కోరుతూ, మొయినాబాదులో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది దాంట్లో ఏర్పాటు చేయండి అని తెలిపారు.. మరియు ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్చార్జి మంత్రి గారితో మాట్లాడుతాను,.. అని తెలియజేస్తూ, మనకు చివరిగా న్యాయపోరాటం ఉంది కాబట్టి న్యాయపోరాటం చేద్దామని అన్నారు. ఏ నాయకుడైనా పిలిచి సమోసాలు నీళ్లు చాయి ఇచ్చి సల్లగా చేస్తే చల్ల కావద్దు గట్టిగా ఉండండి మీకు అండగా మేమున్నాము మా బిఆర్ఎస్ స్థానిక నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని వాళ్ళకి భరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో వేలాదిగా భూమి కోల్పోయిన రైతులు వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లవారిపల్లిలో ఇంద్రమ్మ

## ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ

### పేదల నివాస కలను నిజం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



మన సాక్షి గొంతుక/నల్లవారిపల్లి గ్రామంలో పేదల అభివృద్ధికి మరో దిశగా కీలక అడుగు పడింది. కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారంతో మంజూరు అయిన ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులు శనివారం సంప్రదాయబద్ధంగా ముగ్గు వేసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో హర్షాతిరేకాలను రేకెత్తించింది.కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెలుగమల్ల సంపత్ కుమార్,పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కేత మల్ల పెద్దయ్య, గ్రామ సెక్రటరీ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్లగామల్ల మల్లయ్య, గజ్జ కృష్ణయ్య, గొరిగే మల్లయ్య, బాలగోని వెంకటయ్యలు పాల్గొన్నారు.ఇంటింటా అభివృద్ధి, ప్రతి పేద కుటుంబానికి గృహం అనే లక్ష్యంతో ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. నిర్మాణాల్లో నాణ్యత, వేగం మెరుగ్గా ఉండేలా స్థానిక ప్రజాప్రతినిధులు సూచనలు చేశారు.గ్రామ ప్రజలు ఈ ఇంటి నిర్మాణ కార్యక్రమం పేదలకు ఆదరణ కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

## మతాల ఐక్యతకు ప్రతీకగా షాద్‌నగర్‌లో బక్రీద్ ఈద్ మిలాప్

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బక్కని నర్సింలు, సర్వర్ పాషా ప్రత్యేక హాజరు



షాద్‌నగర్, జూన్ 7(మన సాక్షి గొంతుకబక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి సర్వర్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మతాల మధ్య ఐక్యత, సోదరభావం, సామాజిక సఖ్యతకు ప్రతీకగా నిలిచింది.కృతుంగ బ్లాంకెట్ హాల్‌లో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, భీశ్వ కిష్టయ్య, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ"మతాల మధ్య ఐక్యత అనేది సమాజం అభివృద్ధికి, శాంతికి ముల్లి రాయి. ఈద్ మిలాప్ లాంటి వేడుకలు మానవత్వం, స్నేహ బంధాలను పెంపొందిస్తాయి. విభిన్న మతాలు, సంస్కృతులు కలసి ఉండగలిగితే సమాజానికి శాశ్వత శాంతి లభిస్తుంది." అని గుర్తుచేశారు.తెలుగుదేశం పార్టీ నేత బక్కని నర్సింలు పేర్కొన్నారు."మత సామరస్యాన్ని పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం. ప్రజాస్వామ్యంలో మత ఐక్యతే ప్రగతి మరియు సుస్థిరతకు ఆధారం.అన్ని వర్గాల ప్రజలు శాంతి, ఐక్యతను సందేశంగా తీసుకుని ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం చివరగా నాయకులు ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి.శ్రీకాంత్ తో... వెంకటయ్య గౌడ్

### మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించండి వెంకటయ్య గౌడ్
### చిన్నారులతో అల్లారు ముద్దుగా మాట్లాడిన ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.... ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయి ముఖ్యంగా ప్రభుత్వం నియమించినటువంటి ప్రభుత్వ టీచర్లతో విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించినట్లయితే... మన పెద్దపులి నాగారం హై స్కూల్ ఎంతో... ముందుకు కొనసాగే అవకాశాలుంటాయి ప్రతి ఒక్క నాయకులు కూడా ప్రైవేటు పాఠశాలలు బందు పెట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివినట్లయితే.. అన్ని విధాలుగా ప్రభుత్వమే అన్ని సహకారాలు అందజేయడం జరుగుతుంది నాయకుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎంతో ఆదర్శ నియంగా మారుతుందని తెలియజేశారు అదేవిధంగా ఇంటింటికి తిరుగుతూ... ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ తో పాటు టీచర్స్ బృందం మరియు ప్రాథమిక పాఠశాల బృందం ఏకమై పెద్దపులి నాగారం గ్రామంలో.. ప్రతి ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు ఎక్కడ ఏ స్కూల్లో చదువుతున్నారు విద్యార్థులతో ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది

## బైక్ అదుపుతప్పి రేకుల షెడ్డు ను ఢీకొని

## గురునానక్ విద్యార్థి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బైక్ అదుపుతప్పి రేకుల షెడ్డు ను ఢీకొని గురునానక్ కళాశాల విద్యార్థి మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం సీఐ ఐ. జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాల కు చెందిన రుతికేష్ గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం గురునానక్ కాలేజీ లో ఫెర్వెల్ పార్టీ ని నిర్వహించారు. పార్టీ అనంతరం తన క్లాస్మేట్ అయిన సంజయ్ మంగళ్ పల్లి హాస్టల్ లో ఉంటాడు. అందరు కలిసి పార్టీ చేసుకుందామని అనుకోని రుతికేష్, శంకర్ లు ఒక బైక్ మీద మరో ముగ్గురు మరొక్క బైక్ పై వెళ్లి పార్టీ అనంతరం తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి 1:30గంటల సమయంలో రుతికేష్ బైక్ డ్రైవింగ్ చేస్తుండగా శంకర్ వెనకాల కూర్చున్నాడు శేరిగూడ గాంధీ విగ్రహం సమీపంలో శ్రీనివాస మెడికల్ హాల్ దగ్గర బైక్ అదుపుతప్పి మెడికల్ హాల్ బయట ఉన్న రేకుల షెడ్డు బలంగా ఢీకొనడంతో రుతికేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. శంకర్ గాయలతో ఇబ్రహీంపట్నం నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజాపాలనలో పేదల సొంతింటి కల సాకారం

### -ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు కాంగ్రెస్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన నూతన ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా చూస్తామని పేదోడు సొంతింట్లో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్, అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసిలు నూకం సత్తయ్య, లాలగారి శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార బౌరమ్మ లక్ష్మణ్, కోరే యాదమ్మబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, గుడ్డిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, వెదిరే రమణారెడ్డి, అంతటి రాజు గౌడ్, పంబాల బుగ్గరాములు, మారగోని రాజయ్య గౌడ్, తలారి కృష్ణ, పొలామోని అనిల్, రాజు, పంబాల శివ, మొద్దు కిషోర్ రెడ్డి, మద్దెల రాజు, భాస్కర్ రైనా, ఎండి అశ్రఫ్, సుంకరి దానయ్య, ఎండి బురాన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భళా అనిపించినా శ్రీ మాందాత

## ఈదమ్మ వీధి నాటకం



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్:శ్రీ మాందాత - ఈదమ్మ వీధి నాటకం చూపారులను ఎంతగానో ఆకట్టుకుంది. అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ వాస్తవ్యులు ఏర్పుల ఎల్లమ్మ- చిత్తరి జ్ఞాపకర్తంగా వారి వారసులు ఏర్పుల చంద్రయ్య- ఎంకమ్మ, ఏర్పుల పెద్ద నర్సింహ్మా- యశోద మారెమ్మ దంపతుల వారసుల ఆధ్వర్యంలో ఈ వీధి నాటకం నిర్వహించారు. ఈ వీధి నాటకం లో వివిధ పాత్రదారులు తమ ఆట పాటలతో ప్రేక్షకులను ఎంతో గానో అల్లరించి ఆకట్టుకొని భళా అనిపించారు. ఈ వీధి నాటకాని చూడడానికి వారి బంధువులు, మిత్రులు వివిధ గ్రామాల నుంచి వచ్చి ఎంతో ఆసక్తి గా తిలకించారు. ఈ వీధి నాటకం మొత్తం రెండు రోజుల సాగనుంది.

## చౌదర్ పల్లి బక్రీద్ పండుగ సందర్భంగా

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

### చౌదర్ పల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి షమీం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారంయాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో బక్రీద్ పండుగ ఈద్గా వద్ద , ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి సమీం పాల్గొని గ్రామ ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే పండుగ బక్రీద్ అని ఆయన అన్నారు. అన్ని వర్గాల సోదరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈద్ మిలాఫ్ వేడుక అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ విభిన్న సంస్కృతులు, మతాల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని,శాంతి,మానవత విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నాగోల్ సుప్రజా హాస్పిటల్ యం.డి డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా

# పలు సేవా కార్యక్రమాల నిర్వహణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:హైదరాబాద్ లోని నాగోల్ సుప్రజా హాస్పిటల్ యం.డి డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా జనగామలో నివసిస్తున్న పేదవిద్యార్థులకుపవన్ కల్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్,పెన్స్,పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యం.డి వసీమ్ అక్రమ్ విచ్చేసి మాట్లాడుతూప్రపంచంలో కొనలేనిది విద్య, తిరిగిరానిది సమయం అని,విద్యార్థిని విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు.అలాగే మన జనగామ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి తాటి చెట్టు మీద నుంచి కిందపడిన గౌడ్ అన్నలకు తన సొంత నిధులతో ఉచితంగా వైద్యాన్ని అందిస్తూ సుమారుగా ఇప్పటివరకు 360 మందికి వైద్యం అందించిన గొప్ప మనసున్న వ్యక్తిగా చిరస్థాయిగా వారి గుండెల్లో నిలిచిపోయిన డాక్టర్ విజయకుమార్ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అదేవిధంగా జనగామ జిల్లాలోని ఏరియా హాస్పిటల్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఇలాగే ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలోని జోగు భాస్కర్,శ్రీనివాస్,రాహుల్,కార్తీక్, సాయి,కర్రే రాజశేఖర్,జోగు ఉదయ్,మను,తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 07, (మనసాక్షి గొంతుక) :త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. శనివారం బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరి సోదరులకు ఇందిర శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అన్నారు. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పవచ్చని, హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని అన్నారు.



## ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు

# తెలిపిన కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం లోని ఆరుట్ల గ్రామంలోని ఈద్గా వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ముస్లింలకు బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం భక్తి విశ్వాసానికి ప్రతీక అయిన ఈ పండుగను అందరు సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ,మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం ,ఎండి యూసఫ్ అలీ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రావుల భాషయ్య ,గుడ్డిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్ ,అంతటి రాజు గౌడ్, పొలామోని అనిల్ రాజు ,మద్దెల రాజు ,మొద్దు కిషోర్ రెడ్డి, భాస్కర్ ,రైనా, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాషా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండి బురాన్, ఎండి షాకేర్, ఎండి గఫార్ ,ఎండి ఇర్ఫాన్ ,ఎండి సలీం ,ఎండి గాలేబ్ ,ఎండి షకీల్ ,ఎండి సద్దాం, ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ లలో 2025 -26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ షెడ్యూల్ విడుదల...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 7 హైదరాబాద్ తెలంగాణ ఎస్ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి టాస్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరియు దరఖాస్తుల సమర్పణ జూన్ 12 నుండి గడువు 12 ఆగస్టు 2025 వరకు సమర్పించవచ్చు .తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ స్కూల్ సిస్టం ద్వారా ఎస్ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ కోర్సులను అందిస్తుంది. ఈ అడ్మిషన్ ప్రత్యేకంగా సాధారణ అడ్మిషన్ల ప్రక్రియ ద్వారా చేరడానికి అవకాశం లేని విద్యార్థుల కోసం అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు అడ్మిషన్ల కోసం దరఖాస్తులు 12 ఆగస్టు 2025 వరకు సమర్పించవచ్చు. పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు పరీక్షల షెడ్యూలు మరియు ఇతర సమాచారం టాస్ వెబ్ సైట్ లో ఉంటాయని జడ్పీ హెచ్ఎస్ కుత్బుల్లాపూర్ టాస్ కో ఆర్డినేటర్ కమల్ సింగ్ మరియు అసిస్టెంట్ కో ఆర్డినేటర్ వెంకటయ్య లు తెలిపారు. అడ్మిషన్ ఫీజు మీ సేవ కేంద్రాల ద్వారా 12 ఆగస్టు 2025 వరకు చెల్లించవచ్చని ఉపాధ్యాయుడు వెంకటయ్య మీడియాకు వెల్లడించారు.

## ఆరుట్ల గ్రామంలో ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

## తెలిపినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం ఆరుట్ల గ్రామలోబక్రీద్ పండుగ సందర్భంగా గ్రామంలోని మాజిద్ దగ్గరకు వెళ్ళి ముస్లింసోదరులను కలిసి ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీఇబ్రహీంపట్నం.నియోజకవర్గంనాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.కాంగ్రెస్.పార్టీ నాయకుడువెదిరే రమణరెడ్డి. ఈసందర్భంగా జంగయ్య గౌడ్ మాట్లాడుతూ..మైనార్టీల.శ్రేయస్సు.కోసంగతకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ ఆదుకున్నారని గుర్తుచేశారు.మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ హిందు ముస్లింబాయి బాయిఅంటూ కలసి మెలసి ఉండాలి అన్నారు.ఈకార్యక్రమంలో
నూకం మల్లేష్ ముదిరాజ్ ,
యువజన కాంగ్రెస్ నాయకుడు
యండి ఆశ్రాఫ్ ,ముస్లిం సోదరులు యండి చోటే బాయి,యండి ఖదీర్,
యస్ కె జావిధ్,యండి పయజ్,
యండి రావూపు,యండి జాపర్,
యండి అఖిల్ ,యండి అబాకర్, యండి షరీఫ్ తదితరులు.పాల్గొన్నారు.



# బక్రీద్ సందర్భంగా మసీదుల్లో

# ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను పురస్కరించుకొని జనగామ జిల్లా వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈద్గాల వద్ద ముస్లింలుసంప్రదాయ దుస్తుల్లో ప్రార్థనలు నిర్వహించారు.అనంతరంఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.అల్లాహ్ పంపిన ప్రవక్తల్లోఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగాఈ పండుగను జరుపుకొంటున్నారు.సిద్దిపేట రోడ్డులో గల ఈద్గా లో బక్రీద్ పండుగ పర్వదినము సందర్భంగా దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.